వేగుచుక్క

# నేటి బాలలే రేపటి "భవిష్యత్తు నిర్మాతలు".




















**• "సత్యశోధక్" పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య.**

**• ఘనంగా బాలల దినోత్సవం.**

**•అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**

జీవితంలో బాల్యమనేది అమూల్యమైనదని బాల్య దశ బంగారు భవిష్యత్తుకు దేదీప్యమైన మార్గాన్ని చూపిస్తుందని, నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్మాతలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య అన్నారు. భారత తొలి ప్రధాని, స్వాతంత్ర సమర యోధుడు, నవ భారత నిర్మాత, పంచ వర్ష ప్రణాళికల రూపశిల్పి భారత రత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా శు క్రవారం బాలల దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, సుసంపన్న కుటుంబంలో జన్మించిన నెహ్రూ దేశ స్వాతంత్ర్యం కోసం జైలు జీవితం అనుభవించి, బ్రిటీష్ వారి ఆగడాలను నిలువరిస్తూ, స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.

భారతదేశ పునః నిర్మాణంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో జవాహర్ లాల్ నెహ్రూ పాత్ర కీలక మైనదన్నారు. బాలల హక్కులు, వారి సంక్షేమం, వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ఉద్దేశమని పేర్కొన్నారు. నేడు పిల్లల బాల్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, సాంకేతిక ప్రపంచం, సామాజిక మాధ్యమాలు, స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌ల దుష్ప్రభావాలతో చాలా మంది పిల్లలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొని ఉజ్వల భవిషత్తును వృధా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పరిస్థితులకు అనుగుణంగా అవసరమయిన చైతన్య అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, పిల్లల్లో మంచి పరిణామం తీసుకు రావలిసిన

బృహత్తరమైన భాద్యత సమాజానిదన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకర్శించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఆర్కిడ్స్" హైస్కూల్ లో "చిల్డ్రన్స్ డే" వేడుకలు.
















**వినూత్న వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు.**

**పాల్గొన్న పాఠశాల ఛైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ సిహెచ్. గోవర్ధన్ రెడ్డి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పట్టణంలోని "ఆర్కిడ్స్" హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ఫ్యాన్సీ డ్రెస్సులు, జాతీయ నేతల వేషధారణతో పాల్గొని ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. పాఠశాల ఆవరణ మొత్తం ఆనందోత్సాహాలతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఛైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ సి. హెచ్. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్య ప్రాధాన్యం వివరించారు. కార్యక్రమంలో ఆర్కే గ్రూప్ సీఈఓ ఎం. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఎం. సదాశివ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎం. భూలక్ష్మి పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# నగరంలో "డయాబెటిస్" వాక్.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

రీజియన్ లయన్స్ క్లబ్ ల ఆద్వర్యంలో శు క్రవారం మధుమేహ దినోత్సవం సందర్భంగా నగరంలో డయాబెట్స్ వాక్ నిర్వహించారు. వినాయక నగర్ లోని హనుమాన్ జంక్షన్ నుండి బోర్గాం బ్రిడ్జి వరకు వాక్ కొనసాగింది.. డయాబెటిస్ అంతం లయన్స్ పంతం అంటూ లయన్స్ ప్రతినిధులునినాదాలు చేశారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న మధుమేహం వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మధుమేహం నివారణ కోసం ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. వ్యాయామం, యోగా, నడకతో మధుమేహం రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మధుమేహం పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు డయాబెటిక్ వాక్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కో ఆర్డినేటర్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా అదనపు కార్యదర్శి పి. లక్ష్మినారాయణ,

జోన్ చైర్మెన్లు అవన్, నర్సింహరావు, భూమన్న, కార్యదర్శులు శివాజి, లక్ష్మణ్, రవీందర్, ద్వారకాదాస్, రీజియన్ పీఆర్వో గంగాదాస్, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, బీబీసీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**




లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో శు క్రవారం నగరంలోని శంకర్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సమగ్రత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని, ఇష్టపడి చదివి ఉత్తీర్ణత సాదించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వాద్యక్షులు చింతల గంగాదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయన్న, ఉపాధ్యాయులు రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.